# కొత్త రచయితలు




## లవ్ స్టోరీ

## ఆమని

ఆ రోజు వెదర్ 'క్లౌడీ'గా వుంది. సన్నని తుంపర ప్రారంభమైంది. ఇదే చిలికి చిలికి పెద్దదయితే పేషంట్ల కోసం చూట్టం వేస్ట్. మా ఏరియాలో ఎంతమందికి ఒంట్లో బాగోక పోతే అంత ఆనందం నాకు. నా ఆలోచనకు నాకే నవ్వొస్తుంది.

బోర్ కొడ్తుంది. మెడికల్ జర్నల్ తిరగేస్తూ కూర్చున్నా. అంతలో గ్రీన్ కర్టెన్ కదిలింది. ఓ పద్దెనిమిదేళ్ళమ్మాయి లోపలికి వచ్చింది. ఎడమ చేతినుండి రక్తం కార్తోంది. కొబ్బరి బొండం చెక్కుతోంటే 'సికెల్' తగిలి కట్ అయినట్టు చెప్పింది. ఓరెండు 'సూచర్స్' వేసికట్టు కట్టాను. దెబ్బ లోతుగా తగిలిందేమో 'బ్లడ్' బానే పోయింది.

బయట వర్షం ఉధృతం అయింది. అవ్వ్రా డాన్కి ఆరు గంటలే అయినా అర్ధరాత్రి లా వుంది. సడెన్‌గా కరెంటు పోయింది. లక్కీగా ముందు రోజే తెచ్చిన 'గేస్ లైట్' వుండడం కొంత నయం.

ఆ అమ్మాయి ఓసారి బయటకు చూస్తూ "ఓగాడ్, హెవీ రెయిన్, ఇప్పుడెల్లా పోయేది?" లోకంలో వున్న విషాదమంతా ఆ మొహంలోనే ప్రస్ఫుటమవుతోంది.

ఏమనుకుందో ఏమో లోపలికి వచ్చి నా ఎదురుగా కుర్చీలో కూర్చుంది. చూట్టానికి సోషల్‌గా మూవ్ అయ్యే అమ్మాయిలానే కన్పిస్తోంది.

"నేనిక్కడ ఉమెన్స్ కాలేజ్‌లో ఫస్ట్ బి.ఎస్‌సి. చేస్తున్నా. పేరు ఇందాక ప్రిస్క్రిప్షన్‌కి చెప్పాను కదూ-ఆమని"

"నైస్ నేమ్" హార్ట్‌ఫుల్‌గా చెప్పాను. అందంగా వున్నదాన్ని మెచ్చుకోడం, వెంటనే దాన్ని ఎక్స్‌ప్రెస్ చెయ్యడం మొదట్నుండీ నాకలవాటు.

తర్వాత కామ్‌గా కూర్చుంది. నేనొకలాంటి ఇన్‌కన్వీనియన్స్ ఫీలవుతున్నా. ఫ్రెష్‌గా మెడిసెన్ చేసి క్లినిక్ ఓపెన్ చేశానేమో అన్నింటిలోనూ నాకు కొత్తే. వర్షం తగ్గే సూచనలేవీ కన్పించడం లేదు.

ఆమని నా టేబిల్ మీదున్న కేలండర్ వైపు చూస్తోంది. ఇప్పుడా అమ్మాయిని 'హెడ్ టుటో' చూసే అవకాశం కలిగింది. ఫీచర్స్ పెద్ద గొప్పగా లేకపోయినా ఒకలాంటి ఎట్రాక్షన్, ఫేర్ కాంప్లెక్షన్. ఓసారి చూస్తే అలా చూస్తూ వుండిపోవాలన్న తపన. ఇది చాలా కొద్ది మందిలో మాత్రమే వుంటుంది. అ 'చార్మ్' యామెలో పూర్తిగా వుంది. దానికి తోడు 'హస్కీ వాయిస్'.

ఆ గొంతులోని వైబ్రేషన్స్‌కి నా పల్స్ రేటు పెరిగిపోయి కల్గించిన టెంప్టేషన్స్ నుండి ఇంకా నేను తేరుకోక మునుపే ఆమె నవ్వుతూ నావైపు చూసింది.

"ఇలాంటి వెదర్‌లో మంచి కంపెనీలో చక్కటి కాఫీ తాగితే బావుంటుంది కదూ"

నేను నవ్వుతూ చూశాను.

"వానలో తడిసిన మట్టి వాసన చాలా బావుంటుంది కదూ"

ఆమె టేస్ట్‌కి మెచ్చుకోలుగా చూశాను.

ఎదురుగా వున్న 'రీడర్స్ డైజెస్ట్' తిరగేస్తూ "డిమాన్‌స్ట్రేషన్" అంటే 'ప్రాక్టికల్'గా అనా?" అంది రెప్పలు పైకెత్తి.

"అ" అన్నా పొడిగా.

"ఈ సెకండ్ కొటేషన్ చూశారా?" అంటూ పుస్తకాన్ని నావైపు తిప్పింది.

నేను కాస్త ముందుకు వంగి చదివాను.

"లవ్ యీజ్ నాట్ వెన్‌టాక్ట్, బట్ ఇర్రెసిస్టిబుల్ వెన్ డిమాన్‌స్ట్రేటెడ్"

రచయిత్రి చిరునామా:
వి.సులేఖ,
కేరాఫ్ ఎ. రవి,
24-88/22, ఈస్ట్ ఆనంద్ బాగ్,
మాల్కాజ్ గుడా, మల్కాజ్ గిరి పోస్టు,
హైదరాబాద్ - 500 047.

"ప్రేమంటే మాటల్లోనంత తేలిక కాదు. చేతల్లో దాన్ని నిరోధించలేం" అని చెప్పాను ఆమె కర్థమయ్యేలా.

ఆమెకది అర్థం అవ్వక అడిగింది కాదని నాకు తెలుసు. ఆమె అడిగిన తీరు మాత్రం సిన్సియర్‌గా వుంది. ఆమెనన్ను పట్టించు కోటంలేదు. ఏదో ఆలోచిస్తూ "అంటే బై ఎక్స్‌పీరియన్స్ అనా?" అంది మళ్ళీ. ఈసారి ఆ మొహంలో ఏ భావమూలేదు.

"అవును" అన్నా నేను నవ్వుతూ.

"నిజం కదూ" ఆ మాట పెదవులది కాదు. ఆమె బోటమ్ అఫ్ హార్ట్ నుండి మనసు పొరల మడతల్ని తోస్కుంటూ ట్రాన్స్ నుండి జారిపోయిన మాట.

ఈసార్నేను 'సర్‌ప్రైజింగ్' స్మైలిచ్చాను.

కొద్దిసేపటికే ఆమె తేరుకుంది. 'ఇదే' ఆమెలో నాక్కన్పించిన ప్రత్యేకత. మళ్ళీ తన మామూలు ధోరణిలో

"ఏంటి? ఇందాకట్నుంచి చూస్తున్నా మీరెక్కువగా మాట్లాడరా" అడిగింది నవ్వుతూ, పుస్తకాన్ని ఓ చేత్తో మడిచి.

"ఏం మాట్లాడాలి?" తత్తరపడ్డాను.

"మరెట్లా టైమ్ పాస్? ఇప్పట్లో వాన



తగ్గేలా లేదు'' స్వగతంగా అంది.

నా మనసు మాత్రం ఎక్కడో విహరిస్తోంది. ఇంత ప్లీజింగ్ వెదర్‌లో ఇంకా ప్లెజెంట్ అయిన కంపెనీ. ఎప్పుడూ రొటీన్ లైఫ్‌తో విసుగేస్తున్న నాకు ఇదో తియ్యని అనుభూతి.

నాలో వున్న పురుషుడు నెమ్మదిగా మేల్కొంటున్నాడు- చదువు, సంస్కారం తుపాను గాలుల్లో కొట్టుకు పోతూ. నాకెదురుగా 'అపోజిట్ సెక్స్'- అంతే! అంతకు తప్ప వేరే ఆలోచన లేదు.

ఎంత 'ట్రై' చేస్తున్నా నా 'ఫేసియల్ ఎక్స్‌ప్రెషన్స్'ని దించలేకపోతున్నా, నా కోర్కెని అణచలేకపోతున్నా.

ఆ అమ్మాయి నా దురాలోచన పసిగట్టినట్లుంది. ఆమె మొహంలో సైతం తత్తరపాటు. కాని క్షణంలో సగం సేపు మాత్రమే.

ఇప్పుడామె 'నెర్వస్'గా ఫీలవ్వట్లేదు. ముందుకన్నా 'ఫ్రీ'గా వుంది. నా మైండ్ డైవర్ట్ చేయటాన్కనుకుంటా "- 'ఇండోర్ క్రికెట్' ఆడుకుందామా?'' అంది.

నా దురాలోచన సగం తెరపడింది. తేరుకుంటూ ఆమెను చూశా.

''ఎట్లా? ఏం లేవు ఆడడానికి'' అన్నా.

''ఎందుకు లేవు? ఈ రీడర్స్ డైజెస్ట్, మీ ప్రిస్క్రిప్షన్ పేపర్, మీ పెన్ వున్నాయి కదా? మీరు ఇండియా, నేను వెస్టిండీస్'' అంటూ పేపర్ మధ్యలో గీతగీసి మా పేర్లలో మొదటి అక్షరాలు చెరో పక్కా రాసి, కింద ఒక్కో టీమ్ క్రికెటర్స్ పేర్లు వరుసగా రాసి ఓ స్కోర్ బోర్డు రెడీ చేసింది.

''ఫస్ట్ బేటింగ్ మాది'' అంటూ రీడర్స్ డైజెస్ట్‌లో ఓ పేజీ తీసి ఆ పేజ్ నంబర్‌లో ఆఖరి అంకె ఆ క్రికెటర్ రన్స్ కింద వేస్తోంది.

ఈ ఆట ఏదో భలేగా వుంది. నా టీమ్‌లో మొదటి ఆటగాడు 'డక్ అవుట్'.

క్లాప్స్ కొడ్తూ చిన్న పిల్లలా నవ్వింది. అయితేనేం ఆటలో ఆఖరికి మా టీమ్ గెల్చింది.

''కంగ్రాట్స్'' అంటూ ఆమె షేక్ హేండిస్తోంటే టచ్ అయిన ఫింగర్స్‌తో పాటు ప్రకంపనలు ఒళ్ళంతా ప్రసరిస్తూ, మళ్ళీ మొదలు తెరకొద్ది కొద్దిగా తెరుచుకుంటూ.

ఈసారి ఆమె ఇట్టే నా ప్రవర్తనలోని తేడా పసిగట్టింది. తెలివయినదే. అందుకే నాకు అవకాశం ఇవ్వకుండా వెరైటీగా టైమ్ పాస్ చేస్తోంది.

''ఇప్పుడు పూర్తిగా మీరే మాట్లాడాలి. ఏదయినా సరే. ఆఖరికి మీ సబ్జెక్ట్ అయినా. ఓ.కె?'' ఆ మాటల్లో కవ్వింపు. అదిగో ఆ గొంతే నన్ను వివశుణ్ణి చేస్తోంది. స్వర్గపుటంచుల దాకా తీసుకుపోతోంది

బయట హోరుగాలి, ఆగిఆగి ఉరుములు.

''పోనీ, మీతో నేనే మాట్లాడించనా?''

ఎలర్ట్ అయ్యాన్నేను.

''ఎట్లా?'' అన్నా ఈసారి ఉత్సుకతతో.

''ఇప్పుడు నేనో జర్నలిస్ట్‌ని, మిమ్మల్ని ఇంటర్వ్యూ చేస్తా ఓ.కే.?''

మళ్ళీ తెర మూస్కొంటోంది నెమ్మదిగా. ఇంటర్వ్యూ ఫేస్ చెయ్యటాన్కి సిద్ధమయ్యాను మానసికంగా.

''నమస్కారం'' అంటూ ఆరంభించి, నా హాబీస్, ఫేవరెట్ గేమ్స్ అన్నీ వర్సగా అడుగుతూ ఆఖరిగా ''సెక్స్' మీద మీ అమూల్యాభిప్రాయం'' అంటూ అర్థోక్తిలో ఆగిపోయింది.

అంతవరకు కేజువల్‌గా మాట్లాడిన నాకు ఇప్పుడేం చెప్పాలో తోచలేదు.

'బ్లేంక్ ఫేస్'తో చూస్తున్నా.

ఆ అమ్మాయి నవ్వు కళ్ళల్లో ఆరంభమై లిప్స్ మీదుగా గొంతు వాకిట్లోంచి తెరలు తెరలుగా గదంతా అల్లుకుంది.

నవ్వుతోన్నప్పుడు ఒక బుగ్గమీద డింపుల్, కంఠమ్మీద థంబ్‌తో ప్రెస్ చేసినట్టు చిన్ని నొక్కు మ్యూజికల్ నోట్‌లా పైకీ కిందకీ రిథమిక్‌గా కదుల్తూ.

ఈసారి నాలో కోర్కెతో పాటు ఆరాధన. ఆమె ప్రతి చిన్న కదలికా ప్రతి అణువుకు కొత్తందాల్ని సంతరిస్తూ కాంక్షగా నన్నే పిలుస్తోన్నట్టు.

మళ్ళీ నాలో తెర నెమ్మదిగా పైకి కదుల్తోంది.

''అయ్యో, కనీసం'నో కామెంట్, ప్లీజ్'అనయినా చెప్పండి''

అప్పుడు గుర్తొచ్చింది- నేను ఇంటర్వ్యూ ఫేస్ చేస్తున్నానని.

నా ఓటమిని ఒప్పుకోటం నాకిష్టం లేదు. అందుకే అతికష్టం మీద ''సేక్రెడ్ థింగ్'' **(Sacred thing)** అన్నా. ఆ జవాబు నాకే వింతగా వుంది. నా దృష్టిలో అంత పవిత్రమయినదే అయితే నాలో ఇంత అంతర్మథనం దేనికి? ఇన్ని 'టెంప్టేషన్స్' ఎందుకు?

నిజంగా పవిత్రమయిందే అయితే అసలా ఫీలింగే వుండదే. అయినా నాకేమీ అమ్మాయిలు కొత్తకాదే- పోనీ కొత్తవల్ల అలా అయిందనుకోటాన్కి! ఆల్‌రెడీ ఓ లవర్‌తో ఎన్‌జోయ్ చేస్తున్నానే!!

నాలో ఎంత 'హిపోక్రసీ!' ఎంత నటన! అంతటా వర్షం తగ్గినట్టు చిన్నచిన్న చినుకులు ఆగిఆగి పడ్తోన్న చప్పుడు ఆమని లేచింది.

''థాంక్యూ ఫర్ యువర్ ప్లెజెంట్ కంపెనీ, బై, గుడ్‌నైట్'' ఆమని వెళ్ళిపోతోంది.

ఆమె తెరమరుగయ్యాక చూశా టేబుల్ మీద ప్రిస్క్రిప్షన్‌లా 'ఆర్టిస్టిక్'గా రాసున్న వాక్యాలు.

'లుక్, యంగ్ చాప్, సెక్స్ ఈజ్ బయలాజికల్ నీడ్. బట్ మన మంచి ప్రవర్తన వల్లే అది సేక్రెడ్ థింగ్ అవుతుంది' —ఆమని

నాలో తెర తెగి జారిపోయింది, నా నేరోమైండ్‌ని కూడా తనతో తీస్కుపోతూ ప్రశాంతంగా నన్ను మిగిల్చి. తుపాను వెళ్ళిన రాత్రిలో ఒంటరిగా మిగిలాను.

పటిష్ఠమైన కట్టడాలకు
చిరకాల మన్నికకు
భీమ సిమెంట్